Namasthe Telangana Dt 06/06/17.



ఒక్కసారి చార్జింగ్‌తో

# 100

## కిలో మీటర్ల ప్రయాణం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సంజీవయ్య పార్కు సమీపంలో బల్దియా కమిషనర్ జనార్దన్‌రెడ్డితో కలిసి మేయర్ బొంతు రామ్మోహన్ ఈ-ట్యాక్సీలను ప్రారంభించారు. ఒక్కసారి చార్జింగ్‌తో వంద కిలోమీటర్లు ప్రయాణించడం ఈ వాహనాల ప్రత్యేకత. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెత్త తరలించే వాహనాలను కూడా కాలుష్య రహితంగా మారుస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వివేక్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. - బేగంపేట

ఒక్కసారి చార్జింగ్ చేస్తే చాలు..

# వంద కిలోమీటర్ల ప్రయాణం

- నగరరోడ్లపై ఈ ఎలక్ట్రిక్ కారు
- కాలుష్యరహిత వాహనాలుగా మార్చేందుకు కృషి
- ఈ ట్యాక్సీల ప్రారంభోత్సవంలో మేయర్ బొంతు రామ్మోహన్



ఈ-ట్యాక్సీ వివరాలు అడిగి తెలుసుకుంటున్న మేయర్ బొంతు

బేగంపేట: ఒక్కసారి చార్జింగ్ చేస్తే వంద కిలోమీటర్ల ప్రయాణం చేయవచ్చు. పంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్‌మైల్ సంస్థ ప్రవేశ పెట్టిన కాలుష్య రహిత ఎలక్ట్రిక్ కారు ప్రత్యేకత ఇది. (శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా నడవనున్న) ఈ- ట్యాక్సీలను సోమవారం సంజీవయ్య పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్ ,జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ..హైదరాబాద్ మహానగరంలో సుమారు 45 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయని వీటి ద్వారా నగరం కాలుష్యమయంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీలో చెత్త తరలించే వాహనాలను కాలుష్య రహిత వాహనాలుగా మార్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. అందుకు గానూ ఈ ట్యాక్సీ వాహనాల విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. గంట చార్జ్ చేస్తే వంద కిలో మీటర్‌లో నడిచే ఈ ట్యాక్సీలు భవిష్యత్‌లో రెండు,మూడు వందల కిలో మీటర్‌లు నడిచే దిశగా రూపొందించాల్సిన అవసరాలను గుర్తించాలన్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పాపారావు మాట్లాడుతూ...రాష్ట్రాన్ని కాలుష్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఈ ట్యాక్సీ వాహనాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. జీ వివేక్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో గణనీయంగా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ..ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా కాలుష్య రహిత వాహనాలను రూపొందించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ..మెట్రో స్టేషన్‌లో అనుసందానంగా కార్ల చార్జింగ్ పాయింట్‌లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం నెక్లెస్ రోడ్‌లోని డ్రై రీసోర్స్ చెత్త కలెక్షన్ సెంటర్‌ను అధికారులతో కలిసి మేయర్ బొంతు రామ్మోహన్ పరిశీలించారు. ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్,జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ విజయరాజ్, ఈఈ సురేష్ పాల్గొన్నారు.